క్లుప్తంగా

దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి


శ్రీలతారెడ్డి

తిరుపతి అర్బన్: దేశంలో ఎక్కడాలేని విధంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పదు ల సంఖ్యలో సంక్షేమ పథకాలను అమలు చేసిన సంక్షేమ ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం సిగ్గు చేటు అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలతారెడ్డి సోమవా రం పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలుండాలని డిమాండ్ చేశారు. దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై క్ష్ణ గట్టి రాళ్లతో దాడి చేయించడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఆమెతోపాటు రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ యరప్రురెడ్డి సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శివనాగిరెడ్డి, నేషనల్ కన్వీనర్ వల్లపు రెడ్డి వెంగళరెడ్డి ఖండించారు.

డీవైఈఓగా బాలాజీ బాధ్యతల స్వీకరణ


డీవైఈఓ బాలాజీని అభినందిస్తున్న ఆపస్ నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి ఉప విద్యా శాఖాధికారి(డీవైఈఓ)గా అర్బన్ ఎంఈఓ-1 కేఎస్ బాలాజీ సోమవారం సాయంత్రం బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు డీవైఈఓగా బాధ్యతలు నిర్వహించిన ఆనందరెడ్డి పదవీ విరమణ చేయడంతో బాలాజీకి డీవైఈఓగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబిరెడ్డి, సహాధ్యక్షుడు డాక్టర్ దేవరాజులు, నాయకులు మహేష్, శరత్ కలిసి అభినందనలు తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు


ఏర్పాట్లపై పలు సూచనలు చేస్తున్న డీఆర్‌ఓ పెంచల కిషోర్

తిరుపతి అర్బన్: విభిన్న ప్రతిభావంతులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని డీఆర్‌ఓ పెంచల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ నేతృత్వంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు హోమ్ ఓటింగ్‌కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లుపై జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు కోసం ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో రెయిలింగ్, వీల్ చైర్లు, అంధులకు బ్రెయిలీ బ్యాలెట్ పేపర్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వై.శ్రీనివాస్, మెప్మా పీడీ రాధమ్మ, డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి, డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

23న బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న భజరంగ్ దళ్, వీహెచ్‌పీ నేతలు

తిరుపతి కల్చరల్: విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన చేపట్టే శ్రీవీర హనుమాన్ విజయయాత్ర భారీ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ విష్ణుప్రతీక్‌రెడ్డి, వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో బైక్ ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా తిరుపతి నగరంలో శ్రీవీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీని చేపడుతున్నామన్నారు. ర్యాలీ 23వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎంఆర్ పల్లి సర్కిల్ నుంచి ప్రారంభమై బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్, గాంధీ రోడ్డు, నాలుగు కాళ్ల మండపం, వీవీ మహల్ రోడ్డు, కేటీ రోడ్డు, అన్నారావు సర్కిల్ మీదిగా కపిల తీర్థం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భజరంగ్ దళ్ ప్రతినిధులు సాయి, రాజీవ్, చంటి, అంజన్, మోక్షక్ పాల్గొన్నారు.

ఎనిమిది మందికి జరిమానా

తిరుపతి లీగల్: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఎనిమిది మందికి రూ.80 వేలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు. మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న 8 మందిపై తిరుపతి ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఎనిమిది మందికి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

జోరుగా ప్రచారం

ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి హారతులతో నీరాజనం పలుకుతున్న మహిళలు





వైఎస్ఆర్ సీపీ ప్రచారం తిరుపతిలో జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం హోరెత్తిస్తున్నారు. జనం నుంచి వస్తున్న సానుకూల స్పందనతో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.


ఎన్నికల ప్రచారంలో కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ,


వైఎస్ఆర్ సీపీ జెండా రెపరెపలు

రేపటి నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు


శ్రీకోదండరామాలయం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో ఈనెల 17వ తేదీ బుధవారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు మూడు రోజులపాటు శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వేడుకగా నిర్వహించనున్నారు. 17న శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ఉదయం మూలవర్లకు అభిషేకం, 8 నుంచి 9 గంటల వరకు శ్రీసీతాలక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీరామనవమి ఆస్థానం వేడుకగా చేపడుతారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై శ్రీరాముల వారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు.

18న సీతారాముల కల్యాణం

ఈ నెల 18వ తేదీన ఉదయం శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు అభిషేకం చేస్తారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు టీటీడీ పరిపాలన భవనం నుంచి ఏనుగుపై ముత్యాల తలంబ్రాలను ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీసీతారామ కల్యాణం అంగరంగ వైభవంగా చేపట్టనున్నారు. రూ.1000 చెల్లించి గృహస్తులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, ఒక రవికె, లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

19న శ్రీరామ పట్టాభిషేకం

ఈ నెల 19వ తేదీ ఉదయం 8 గంటలకు తిరుపతిలోని శ్రీనరసింహతీర్థం నుంచి ఆలయ మర్యాదలతో తీర్థం తీసుకొచ్చి స్వామివారికి తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం చేపడుతారు. తర్వాత బంగారు తిరుచ్చిపై శ్రీసీతారామలక్ష్మణులను, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీఆంజనేయ స్వామి వారిని మాడ వీధుల్లో ఊరేగిస్తారు. ఈ నెల 20వ తేదీన కోదండరామ స్వామివారి ఖనిజ ఉత్సవం జరుగనుంది.

21 నుంచి తెప్పోత్సవాలు

శ్రీకోదండరాముని తెప్పోత్సవాలు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు ప్రతి రోజు రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. తెప్పోత్సవం సందర్భంగా పుష్కరిణిలో మొదటి రోజు ఐదు చుట్లు, రెండో రోజు ఏడు చుట్లు, చివరి రోజు తొమ్మిది చుట్లు తెప్పలపై స్వామివారు విహరిస్తూ భక్తులకు కనువిందు చేయనున్నారు.

రామాయణం భారతీయ జ్ఞాననిధి


మాట్లాడుతున్న అధ్యాపకుడు పద్మ ప్రసాద్ భట్టారాయ్

తిరుపతి సిటీ: శ్రీమద్‌రామాయణం భారతీయ జ్ఞాన పరంపరకు నిధి అని నేపాల్ కఠ్మండు సంస్కృత విశ్వ విద్యాలయం ప్రధాన అధ్యాపకుడు పద్మ ప్రసాద్ భట్టారాయ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో శ్రీమద్రామాయణంలోని భారతీయ జ్ఞాన పరంపరపై రెండు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. రామాయణంలో అనేక వైజ్ఞానిక అంశాలు దేశ సంస్కృతిని, మానవుని నడవడికను తెలియజేస్తాయన్నారు. ఇది సర్వ మానవాళికి మార్గదర్శకమని తెలిపారు. ప్రతివ్యక్తి రామ మార్గాన్ని అనుసరిస్తే జీవితంలో విజయం వరిస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిటైర్డ్ వీసీ హరికృష్ణ, డీన్ టీవీ రాఘవాచార్యులు, శ్రీరంగనాథన్, కె.రాజగోపాలన్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే పట్టం కడుదాం

భాకరాపేట: ప్రజల సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జంగావాండ్లపల్లె పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం జరిగింది. పల్లె ముంగిట నుండి ప్రతి గడపలో అపూర్వ స్వాగతం పలికారు. చెవిరెడ్డి కుటుంబాన్ని మరిచిపోలేమంటూ చిరునవ్వుతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు మండలంలోని 13 పంచాయతీల్లో తుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి మండల చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి ప్రజల జీవనానికి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి రుణపడి ఉన్నామన్నారు. కష్ట కాలంలో చెవిరెడ్డి కుటుంబం అందించిన సాయం మరవలేనిదని ప్రజలు తెలిపారు. ప్రతి గ్రామంలో సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూప, వైస్ ఎంపీపీ దామోదరరెడ్డి, సర్పంచ్ సింహాల విమల, ఉప సర్పంచ్ రఘునాథరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అక్బర్, పంచాయతీ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, పార్టీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, సూరిబాబు, సింహాల ప్రవీణ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నీలాబాబు, వాసుదేవరెడ్డి, దళిత నాయకుడు చెంగ్రాయులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో దిగారు... వెళ్లిపోయారు



నగరంలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు స్థానికుడు కాకపోవడంతోపాటు టీడీపీ సైకిల్ గుర్తు లేకుండా పొత్తులో భాగంగా సీటు జనసేనకు కేటాయించారు. టీడీపీ అసంతృప్త నేతలను బుజ్జగించినా వినలేదు. ఎట్టకేలకు సోమవారం ప్రచారానికి తూతూ... మంత్రంగా అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. మొక్కుబడిగా 2వ డివిజన్ ఆటోనగర్‌లో ఎన్నికల ప్రచారం చేసి ఫొటోలకు పోజులిచ్చి వెళ్లిపోతున్న దృశ్యాలను సాక్షి కెమెరా బంధించింది. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



బలవంతంగా టీడీపీ కండువా కప్పారు

- మంగళం పంచాయతీ వార్డు మెంబర్ మోహనమ్మ వెల్లడి


వైఎస్ఆర్ సీపీ కండువాతో వార్డు మెంబర్ మోహనమ్మ

తిరుపతి మంగళం: ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన టీడీపీ అభ్యర్థి పులివర్తి నానితో తనకు బలవంతంగా కండువా కప్పారని, తాను ఇష్టపూర్వకంగా వెళ్లింది కాదని మంగళం పంచాయతీ రెండో వార్డు మెంబర్ మోహనమ్మ తెలిపారు. తనకు వార్డు మెంబర్‌గా అవకాశం కల్పించి గెలిపించి వార్డు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన వైఎస్ఆర్ సీపీలో తన ప్రాణం ఉన్నంత వరకు కొనసాగుతానే తప్ప మరో పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. తన కుటుంబాన్ని ఎంతో అపురూపంగా చూసుకుంటున్న చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబం వెంటే జీవితాంతం నడుస్తానని చెప్పారు. కనిపించగానే కండువాలు కప్పి టీడీపీలో చేరానని చెప్పుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దినేష్, పార్టీ నాయకులు పుష్పరాజ్, నాని, దీనా, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

విచక్షణ లేని మూర్ఖులు బాబు, పవన్


మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు

తిరుపతి కల్చరల్: అధికారం కోసం అర్రులు చాస్తూ కరుడు గట్టిన తీవ్రవాదుల్లా విచక్షణ లేకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్, కూటమి నేతలు ప్రవర్తిస్తున్నారని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎ.అజయ్‌కుమార్ ఆరోపించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో కూటమి కుట్ర నేతల నీచరాజకీయాల తీరును తీవ్ర స్థాయిలో ఖండిస్తూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడిపై వ్యంగ్యంగా వ్యాఖ్యానించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం అంటూ ప్రగల్భాలు పలికే చంద్రబాబు, సీఎం జగన్‌పై జరిగిన దాడిపై కనీస సానుభూతిని ప్రకటించకపోవడం ఆయన వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్లలో ఏనాడూ ప్రజల కోసం పోరాటం చేయకపోగా ప్యాకేజీ కోసం రాజకీయం నడిపే పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి జరిగిన దాడిపై వ్యంగ్యంగా మాట్లాడుతూ ఎన్నికలొచ్చినప్పుడే రాళ్లు పడతాయని మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రధాని మోదీ సైతం సీఎం జగన్‌పై దాడిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ స్పందించారని, అయితే అధికార దాహంతో రగిలే కూటమి కుట్రదారులు కనీసం మానవత్వాన్ని చూపక దుర్మార్గపు వ్యాఖ్యలు చేయడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. తిరుపతిలో ఎన్నికలు దగ్గరపడే కొద్దీ డ్రామా ఆర్టిస్టులు ఎక్కువ అవుతున్నారని, ఆరిపోయే ఆరణి శ్రీనివాసులను జాకీ వేసి లేపే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధికి మార్గదర్శకుడైన అభినయ్‌రెడ్డిపై అభిమానంతో హోరెత్తుతున్న జన ప్రవాహంలో ఆరణి శ్రీనివాసులు కొట్టుకుపోతారన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం నేతలు పసుపులేటి సురేష్, వంశీ, కార్తీక్ పాల్గొన్నారు.

మోహిత్‌రెడ్డి అందుబాటులో ఉంటాడు.. ఆశీర్వదించండి..


జమండ్లవీధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- చంద్రగిరి ప్రజలకు చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి

చంద్రగిరి: 'మీ బిడ్డగా మోహిత్‌రెడ్డి మీ అందరికీ అందుబాటులో ఉంటాడు.... ఒక్క సారి ఆశీర్వదించండి' అని చంద్రగిరిలో ఓటర్లను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అభ్యర్థించారు. చంద్రగిరి పంచాయతీ విజయనగర కాలనీ, బజారు వీధి, నూకలగుంట కాలనీల్లో సోమవారం మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో గ్రామస్తులతో మమేకమై చెవిరెడ్డి లక్ష్మి ప్రచారం నిర్వహించారు. తన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా కోరుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న మోహిత్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆదరించాలని కోరారు. చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కష్ట కాలంలో మమ్మల్ని ఆదుకున్నారని, కరోనా సమయంలో తమ ప్రాణాలు కాపాడారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని పలువురు మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి హామీ ఇచ్చారు. పండగొచ్చినా.... కష్టమొచ్చినా ప్రతి కుటుంబానికి చెవిరెడ్డి కుటుంబం అండగా ఉండేదని.... ఆ కుటుంబాన్ని ఆదరించడం మా బాధ్యత అని మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి తెలియజేశారు. అత్యధిక మెజారిటీతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంటా చెవిరెడ్డి లక్ష్మికి మంగళహారతులు ఇచ్చారు. అంతకు ముందు వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ప్రచారంలో భాగంగా జమండ్లవీధిలోని ఓ దుకాణం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి లక్ష్మి, అక్కడ వేస్తున్న బోండాలను పరిశీలించారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో తమకు అన్ని పథకాలు వస్తున్నాయని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయని చెవిరెడ్డి లక్ష్మి వారికి వివరించారు. అనంతరం కాసేపు ఆమె స్వయంగా బోండాలు వేసి అందరికీ పంచిపెట్టి, ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

పాకాల: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఎఫ్ఓ గుణశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో బాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, రిలయన్స్‌మార్టలలో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు ఏవిధంగా సంభవిస్తాయి, ఏవిధంగా నివారించాలి అన్న విషయాలపై అగ్నిమాపక సిబ్బంది ప్రయోగ పూర్వకంగా చేసి చూపించారు. జాగ్రత్తలు తెలిపే కరపత్రాలను పంచిపెట్టారు. జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే 08585-222101, 99637 36957 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విశ్వనాథం, మనోహర్‌రెడ్డి, రాజేంద్రబాబు, నరేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓటు వజ్రాయుధంతో సమానం



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఐ కృష్ణమ్మ

రామచంద్రాపురం: ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధంలాంటిదని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమ్మ అన్నారు. సోమవారం మండలంలోని అనుప్పల్లి గ్రామంలోని ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందన్నారు. వీఆర్‌ఓలు సిద్ధయ్య, సచివాలయ సిబ్బంది, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంటలు అదుపు చేసే విధానాన్ని చూపుతున్న అగ్నిమాపక సిబ్బంది

పాకాల: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఎఫ్‌ఓ గుణశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో బాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, రిలయన్స్‌మార్ట్‌లలో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు ఏవిధంగా సంభవిస్తాయి, ఏవిధంగా నివారించాలి అన్న విషయాలపై అగ్నిమాపక సిబ్బంది ప్రయోగ పూర్వకంగా చేసి చూపించారు. జాగ్రత్తలు తెలిపే కరపత్రాలను పంచిపెట్టారు. తమ పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే 08585-222101, 99637 36957 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విశ్వనాథం, మనోహర్‌రెడ్డి, రాజేంద్రబాబు, నరేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



శ్రీలతారెడ్డి

తిరుపతి అర్బన్: దేశంలో ఎక్కడాలేని విధంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పదుల సంఖ్యలో సంక్షేమ పథకాలను అమలు చేసిన సంక్షేమ ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం సిగ్గు చేటు అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలతారెడ్డి సోమవారం పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలుండాలని డిమాండ్ చేశారు. దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కక్ష గట్టి రాళ్లతో దాడి చేయించడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఆమెతోపాటు రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ యరప్రరెడ్డి సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శివనాగిరెడ్డి, నేషనల్ కన్వీనర్ వల్లపు రెడ్డి వెంగళరెడ్డి ఖండించారు.

డీవైఈఓగా బాలాజీ బాధ్యతల స్వీకరణ



డీవైఈఓ బాలాజీని అభినందిస్తున్న ఆపస్ నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి ఉప విద్యాశాఖాధికారి(డీవైఈఓ)గా అర్బన్ ఎంఈఓ-1 కేఎన్ బాలాజీ సోమవారం సాయంత్రం బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు డీవైఈఓగా బాధ్యతలు నిర్వహించిన ఆనందరెడ్డి పదవీ విరమణ చేయడంతో బాలాజీకి డీవైఈఓగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబిరెడ్డి, సహాధ్యక్షుడు డాక్టర్ దేవరాజులు, నాయకులు మహేష్, శరత్ కలిసి అభినందనలు తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు

తిరుపతి అర్బన్: విభిన్న ప్రతిభావంతులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని డీఆర్‌ఓ పెంచల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ నేతృత్వంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు హోమ్ ఓటింగ్‌కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లుపై జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు కోసం ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో రెయిలింగ్, వీల్ చైర్లు, అంధులకు బ్రెయిలీ బ్యాలెట్ పేపర్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వై.శ్రీనివాస్, మెప్మా పీడీ రాధమ్మ, డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి, డీసీహెచ్‌ఎస్ ఆనందమూర్తి పాల్గొన్నారు.



జోరుగా వైఎస్‌ఆర్ సీపీ ప్రచారం

ప్రచారానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



తిరుచానూరు పంచాయతీలో ఆత్మీయ కరచాలనం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



చిరునవ్వుతో అభివాదం...

ప్రజా సంక్షేమానికే పట్టం కడుదాం



చినిగేపల్లెలో పల్లెబాట కార్యక్రమంలో ఎంపీపీ, సీడీసీఎంఎస్ చైర్మన్, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి



వృద్ధులకు సంక్షేమ పథకాలను గుర్తు చేస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: ప్రజల సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జంగావాండ్లపల్లె పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం జరిగింది. పల్లె ముంగిట నుండి ప్రతి గడపలో అపూర్వ స్వాగతం పలికారు. చెవిరెడ్డి కుటుంబాన్ని మరిచిపోలేమంటూ చిరునవ్వుతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు మండలంలోని 13 పంచాయతీల్లో తుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి మండల చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి ప్రజల జీవనానికి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి రుణపడి ఉన్నామన్నారు. కష్ట కాలంలో చెవిరెడ్డి కుటుంబం అందించిన సాయం మరవలేనిదని ప్రజలు తెలిపారు. ప్రతి గ్రామంలో సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, సర్పంచ్ సింహాల విమల, ఉప సర్పంచ్ రఘునాథరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొండా రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అక్బర్, పంచాయతీ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, పార్టీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, సూరిబాబు, సింహాల ప్రవీణ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నీలాబాబు, వాసుదేవరెడ్డి, దళిత నాయకుడు చెంగల్రాయులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

23న బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న భజరంగ్ దళ్, వీహెచ్‌పీ నేతలు

తిరుపతి కల్చరల్: విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన చేపట్టే శ్రీవీర హనుమాన్ విజయయాత్ర భారీ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ విష్ణు ప్రతీక్‌రెడ్డి, వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో బైక్ ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా తిరుపతి నగరంలో శ్రీవీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీని చేపడుతున్నామన్నారు. ర్యాలీ 23వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎంఆర్ పల్లి సర్కిల్ నుంచి ప్రారంభమై బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్, గాంధీ రోడ్డు, నాలుగు కాళ్ల మండపం, వీవీ మహల్ రోడ్డు, కేటీ రోడ్డు, అన్నారావు సర్కిల్ మీదిగా కపిల తీర్థం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భజరంగ్ దళ్ ప్రతినిధులు సాయి, రాజీవ్, చంటి, అంజన్, మోక్షక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి హారతులతో నీరాజనం పలుకుతున్న మహిళలు



జోరుగా ప్రచారం

వైఎస్‌ఆర్ సీపీ ప్రచారం తిరుపతిలో జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం హోరెత్తిస్తున్నారు. జనం నుంచి వస్తున్న సానుకూల స్పందనతో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.



వైఎస్‌ఆర్ సీపీ జెండా రెపరెపలు



ఎన్నికల ప్రచారంలో కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ.

మోహిత్‌రెడ్డి అందుబాటులో ఉంటాడు..

ఆశీర్వదించండి..



జమండ్లవీధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- చంద్రగిరి ప్రజలకు చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి

చంద్రగిరి: 'మీ బిడ్డగా మోహిత్‌రెడ్డి మీ అందరికీ అందుబాటులో ఉంటాడు..... ఒక్క సారి ఆశీర్వదించండి' అని చంద్రగిరిలో ఓటర్లను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అభ్యర్థించారు. చంద్రగిరి పంచాయతీ విజయనగర కాలనీ, బజారు వీధి, నూకలగుంట కాలనీల్లో సోమవారం మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో గ్రామస్తులతో మమేకమై చెవిరెడ్డి లక్ష్మి ప్రచారం నిర్వహించారు. తన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా కోరుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న మోహిత్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆదరించాలని కోరారు. చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కష్ట కాలంలో మమ్మల్ని ఆదుకున్నారని, కరోనా సమయంలో తమ ప్రాణాలు కాపాడారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని పలువురు మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి హామీ ఇచ్చారు. పండగొచ్చినా.... కష్టమొచ్చినా ప్రతి కుటుంబానికి చెవిరెడ్డి కుటుంబం అండగా ఉండేదని.... ఆ కుటుంబాన్ని ఆదరించడం మా బాధ్యత అని మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి తెలియజేశారు. అత్యధిక మెజారిటీతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంటా చెవిరెడ్డి లక్ష్మికి మంగళహారతులు ఇచ్చారు. అంతకు ముందు వైఎస్‌ఆర్ సీపీ నాయకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ప్రచారంలో భాగంగా జమండ్లవీధిలోని ఓ దుకాణం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి లక్ష్మి, అక్కడ వేస్తున్న బోండాలను పరిశీలించారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో తమకు అన్ని పథకాలు వస్తున్నాయని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయని చెవిరెడ్డి లక్ష్మి వారికి వివరించారు. అనంతరం కాసేపు ఆమె స్వయంగా బోండాలు వేసి అందరికీ పంచిపెట్టి, ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



స్కూటీపై పిల్లలను పాఠశాలకు తీసుకెళ్తున్న మహిళను అభ్యర్థిస్తున్న లక్ష్మి



ప్రచారంలో భాగంగా బోండాలు వేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

బలవంతంగా టీడీపీ కండువా కప్పారు

– మంగళం పంచాయతీ వార్డు మెంబర్ మోహనమ్మ వెల్లడి



వైఎస్‌ఆర్ సీపీ కండువాతో వార్డు మెంబర్ మోహనమ్మ

తిరుపతి మంగళం: ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన టీడీపీ అభ్యర్థి పులివర్తి నానితో తనకు బలవంతంగా కండువా కప్పారని, తాను ఇష్టపూర్వకంగా వెళ్లింది కాదని మంగళం పంచాయతీ రెండో వార్డు మెంబర్ మోహనమ్మ తెలిపారు. తనకు వార్డు మెంబర్‌గా అవకాశం కల్పించి గెలిపించి వార్డు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన వైఎస్‌ఆర్ సీపీలో తన ప్రాణం ఉన్నంత వరకు కొనసాగుతానే తప్ప మరో పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. తన కుటుంబాన్ని ఎంతో అపురూపంగా చూసుకుంటున్న చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబం వెంటే జీవితాంతం నడుస్తానని చెప్పారు. కనిపించగానే కండువాలు కప్పి టీడీపీలో చేరానని చెప్పుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దినేష్, పార్టీ నాయకులు పుష్పరాజ్, నాని, దీనా, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

విచక్షణ లేని మూర్ఖులు బాబు, పవన్



మాట్లాడుతున్న వైఎస్‌ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు

తిరుపతి కల్చరల్: అధికారం కోసం అర్రులు చాస్తూ కరుడు గట్టిన తీవ్రవాదుల్లా విచక్షణ లేకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్, కూటమి నేతలు ప్రవర్తిస్తున్నారని వైఎస్‌ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎ.అజయ్‌కుమార్ ఆరోపించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో కూటమి కుట్ర నేతల నీచరాజకీయాల తీరును తీవ్ర స్థాయిలో ఖండిస్తూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడిపై వ్యంగ్యంగా వ్యాఖ్యానించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం అంటూ ప్రగల్భాలు పలికే చంద్రబాబు, సీఎం జగన్‌పై జరిగిన దాడిపై కనీస సానుభూతిని ప్రకటించకపోవడం ఆయన వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్లలో ఏనాడూ ప్రజల కోసం పోరాటం చేయకపోగా ప్యాకేజీ కోసం రాజకీయం నడిపే పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి జరిగిన దాడిపై వ్యంగ్యంగా మాట్లాడుతూ ఎన్నికలొచ్చినప్పుడే రాళ్లు పడతాయని మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రధాని మోదీ సైతం సీఎం జగన్‌పై దాడిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ స్పందించారని, అయితే అధికార దాహంతో రగిలే కూటమి కుట్రదారులు కనీసం మానవత్వాన్ని చూపక దుర్మార్గపు వ్యాఖ్యలు చేయడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. తిరుపతిలో ఎన్నికలు దగ్గరపడే కొద్దీ డ్రామా ఆర్టిస్టులు ఎక్కువ అవుతున్నారని, ఆరిపోయే ఆరణి శ్రీనివాసులను జాకీ వేసి లేపే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధికి మార్గదర్శకుడైన అభినయ్‌రెడ్డిపై అభిమానంతో హోరెత్తుతున్న జన ప్రవాహంలో ఆరణి శ్రీనివాసులు కొట్టుకుపోతారన్నారు. ఈ సమావేశంలో వైఎస్‌ఆర్ సీపీ యువజన విభాగం నేతలు పసుపులేటి సురేష్, వంశీ, కార్తీక్ పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో ఈనెల 17వ తేదీ బుధవారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు మూడు రోజులపాటు శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వేడుకగా నిర్వహించనున్నారు. 17న శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ఉదయం మూలవర్లకు అభిషేకం, 8 నుంచి 9 గంటల వరకు శ్రీసీతాలక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీరామనవమి ఆస్థానం వేడుకగా చేపడుతారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై శ్రీరాముల వారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు.

18న సీతారాముల కల్యాణం

ఈ నెల 18వ తేదీన ఉదయం శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు అభిషేకం చేస్తారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు టీటీడీ పరిపాలన భవనం నుంచి ఏనుగుపై ముత్యాల తలంబ్రాలను ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీసీతారామ కల్యాణం అంగరంగ వైభవంగా చేపట్టనున్నారు. రూ.1000 చెల్లించి గృహస్తులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, ఒక రవికె, లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

19న శ్రీరామ పట్టాభిషేకం

ఈ నెల 19వ తేదీ ఉదయం 8 గంటలకు తిరుపతిలోని శ్రీనరసింహతీర్థం నుంచి ఆలయ మర్యాదలతో తీర్థం తీసుకొచ్చి స్వామివారికి తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం చేపడుతారు. తర్వాత బంగారు తిరుచ్చిపై శ్రీసీతారామలక్ష్మణులను, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీఆంజనేయ స్వామి వారిని మాడ వీధుల్లో ఊరేగిస్తారు. ఈ నెల 20వ తేదీన శ్రీకోదండరామ స్వామివారి ఖనిజ ఉత్సవం జరుగనుంది.

21 నుంచి తెప్పోత్సవాలు

శ్రీకోదండరాముని తెప్పోత్సవాలు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు ప్రతి రోజు రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. తెప్పోత్సవం సందర్భంగా పుష్కరిణిలో మొదటి రోజు ఐదు చుట్లు తెప్పలపై విహరిస్తారు. రెండో రోజు ఏడు చుట్లు, చివరి రోజు తొమ్మిది చుట్లు తెప్పలపై స్వామివారు విహరిస్తూ భక్తులకు కనువిందు చేయనున్నారు.